# విద్యతో పాటు ఉపాధి..

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

### మైనార్టీ గురుకులంలో కమర్షియల్ గార్మెంట్ ల్యాబ్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త :** మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థినిల కోసం విద్యతో పాటు, ఉపాధి, కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ సమీపంలో ఉన్న జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న అల్ప సంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, వృత్తి విద్యా కళాశాలలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టెమ్‌రిస్) కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖానంతో కలిసి కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్య, శిక్షణా కేంద్రంగా మహబూబ్‌నగర్‌ను తయారు చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఉన్న మైనార్టీ బాలికలు ఖచ్చితంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకుని పై చదువులలో గ్రాడ్యుయేషన్, లా కోర్సు పొందవచ్చని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు రావాలని దానికి తగిన ప్రణాళికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా టెమిరిస్ కార్యదర్శి అయేషా మస్రత్ ఖానం మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనింగ్‌లో ప్రతి అమ్మాయి నైపుణ్యాలను అబివృద్ధి చేసుకోవాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రవింద్రనాథ్, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులు, కళాశాల, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గార్మెంట్స్ తయారీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# ఆస్పత్రికి వస్తున్నారా..

# తోడు ఉండాల్సిందే..!

### రోగి వెంట వచ్చినవారే పనులు చేయాల్సిందేనా...?

**వనపర్తి ప్రతినిధి, జనవరి24, ప్రభాతవార్త:** అనారోగ్యం బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారి కంటే వారికీ సహాయకులుగా వచ్చిన వారి కష్టాలే ఎక్కువగా మారాయి. నడవలేని స్థితిలో ఆసుపత్రి వచ్చిన రోగిని అక్కడ గల సిబ్బంది వీలు చైర్ మీద కూర్చోబెట్టి సంబంధిం చిన వైద్యుని వద్దకు తీసు కెల్లాలి. అక్కడ వై ధ్యులు ఏమైనా పరీక్షలు రాస్తే ఆపరీక్షల కేంద్రం వద్దకు తీసు కొని పోవాలి. ప్రభుత్వ ఆసు పత్రిలో మంచి వైద్యంను వైద్యులు అందించడంతో రోగుల సంఖ్య సైతం బాగా పెరిగింది. వైద్యులు మంచి వైద్యం చేసి ప్రజలకుచేరువ అవుతున్నప్పటికి కిందిస్థాయిలో కొంత మంది సిబ్బంది నిర్ల క్ష్యంవల్ల అక్కడికి వైద్యం కోసం వచ్చే పేద ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు. చివరికి ఓ తాత అవ్వను వీల్ చైర్‌లో కూర్చోబెట్టి పరీక్షల కేంద్రం వద్దకుతీసుకుని వెళుతున్న సంఘ టనవనపర్తిజిల్లా ఆసుపత్రి లో కనిపించింది.



పరీక్ష కేంద్రం వద్దకు వీల్ చైర్ లో కార్చోబెట్టి అవ్వను తీసుకుని వెళ్తున్న తాత

# ఒకేపంటకు మూడు రకాల ధరలు..

### ఒక్కరోజులో రూ.2వేల ధర తగ్గింపు.. జడ్చర్ల వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆందోళన

### పల్లి కొనుగోలు నిలిపివేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త :** జడ్చర్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రైతులు ఆందోళనకు దిగారు. మంగళవారం క్వింటాల్ పల్లి ధరకు బుధవారం క్వింటాల్ పల్ల ధరకు ఏకంగా రూ. 2500 వరకు తేడా ఉండడంతో ఇదేంటని ప్రశ్నించారు. కాంటాలను ధ్వంసం చేసి నిరసన చేపట్టారు. బుధవారం 5 క్వింటాలుకు పైగా వేరుశనగ మార్కెట్ యార్డుకు వచ్చింది. కోస్గి, కొడంగల్ లాంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా రైతులు వేరుశనగ తీసుకుని మార్కెట్‌కు వచ్చారు. మద్దతు ధర పెంచాలని ఇప్పటికే పలుమార్లు రైతులు వ్యాపారులకు, టెండర్ దారులను కోరినా పట్టించుకోలేదు. తమ ఇష్టారీతిగా ధర నిర్ణయిస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూపాయలు రూ. 8500 చెల్లించాలని లేని ఎడల మార్కెట్ యార్డులో ఎలాంటి కొనుగోలు జరపనివ్వమని తేల్చి చెప్పారు. బుధవారం ఆకస్మికంగా క్వింటాలుకు రూ. 7155 ధర పలికింది.



**అసలేం జరిగిందంటే...**

కొడంగల్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన కొందరు ఒకే పంటలో వచ్చిన వేరుశనగను తీసుకుని జడ్చర్ల మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. ఒకే రకమైన పంటకు క్వింటాలుకు రూ. 5200, రూ. 6,300, రూ.5,800 ఇలా వివిధ రకాలుగా గజానన ఇండస్ట్రీస్ ట్రేడర్ ధరలను నిర్ణయించారు. దీంతో అనుమానం వచ్చిన రైతులు ట్రేడర్‌ను నిలదీశారు. మార్కెట్లోని అందరు రైతులను పోగుచేసి ధరలను ఆరా తీశారు. వ్యాపారులు ట్రేడర్లు తమ ఇష్టారీతిగా ధరలను నిర్ణయిస్తున్నారని రూపాయలు 8,500 ప్రకటించే వరకు కొనుగోలు నిలిపివేస్తామని ఆందోళనకు దిగారు.

# మొక్కలు నాటిన కలెక్టర్..

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బాలికలతో కలిసి మొక్కలను నాటారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించిన సిడిపిఓ కార్యాలయాన్ని, జిల్లా మహిళా సాధికారత కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యాలయాలకు సరిపడా ఫర్నీచర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి వేణుగోపాల్, సిడిపిఓ, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఓటు హక్కు.. వజ్రాయుధం..









- నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం
- ప్రజా ప్రతినిధుల చేతిలో దేశ భవిష్యత్తును పెట్టేది ఓటర్లే

**ప్రజలకు వజ్రాయుధం చెప్పుకునేది ఓటు హక్కు. ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగం కల్పించిన విధానం ఓటు. ఏ భాషలోనైనా అభ్యర్థులను ఎన్నుకోవడానికి ఓటు వేసి ఎన్నుకోవడమే ఓటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో చాలా మందికి ఓటు, ఓటర్లు అనే పదాలు తరుచుగా వినిపిస్తున్నప్పటికి అర్థం తెలియక సందిగ్ధంలో ఉన్నారు. ఓటు అనే పదం ఓటన్ అనే లాటిన్ పదం నుంచి సేకరించారు. ఓటు అనే పదానికి తెలుగులో చాలా అర్థాలు ఉన్నాయి.**



ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, జనవరి25, ప్రభాతవార్త:** రాజకీయ ప్రక్రియలో మరింత మంది యువకులు భాగస్వాములయ్యేందుకు వీలుగా ప్రతి ఏటా జనవరి25వ తేదిన జాతీయ ఓటర్లదినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం 2011లో నిర్ణయించింది. దేశ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలపరిధిలో 18సంవత్సరాలు దాటిన యువతి యువకులను గుర్తించే కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా అమలు జరపాలని ఎన్నికలసంఘం భావిస్తోంది. ప్రతిఏటా పేర్లు నమోదు చేసుకున్న ఓటర్లకు జనవరి 25నాటికి ఫోటో గుర్తింపు కార్డులించేందుకు ప్రణాళికలను రూపోదించారు. కేంద్ర ఎన్నికలసంఘం తొలిసారి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25, 2011 నాడు గుర్తించింది. 1950 జనవరి 25వ తేదిన భారత ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యింది. దానిని స్ఫూరణకు తెచ్చేలా ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**ఓటర్లే ప్రజా ప్రతినిధుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది...**

ప్రజాస్వామ్య పటిష్టత ఎన్నికల పైనే ఆధారపడి ఉంది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల చేతిలో దేశ భవిష్యత్తును నిర్ణయించేంది ఓటర్లే. అందుకే ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల కమిషన్ కీలకపాత్ర వహిస్తోంది. ఏ రాజకీయ పక్షానికి తలవంచక స్వతంత్రంగా తన విధులను నిర్వహిస్తోంది. కేంద్ర స్థాయిలో భారత ఎన్నికల సంఘం రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రజాస్వామ్య మనుగడ, పటిష్టం ఓటరుపై ఆధారపడి ఉన్నందున ఆ రెండు సంఘాలు ఓటర్లను చైతన్యం చేస్తున్నాయి.

**జాతీయ ఓటర్ల దినోత్సవం...**

జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25న నిర్వహించేందుకు ప్రతి సంవత్సరం కార్యక్రమాల నిర్వహణకు పిలుపునిస్తూ స్థానిక అధికారులచే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఓటరుగా బాధ్యత నిర్వహించుటకే ఓటరు గుర్తింపు కార్డు పొందాలని, ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పర్చాలని పిలుపునిస్తోంది. ఓటర్ల దినోత్సవం బూత్ స్థాయి అధికారి, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ప్రజాస్వామ్య పటిష్టతను ప్రతిజ్ఞ చేసేందుకు పిలుపునిస్తారు.

**ఓటు నమోదు చేసుకోవడం ఇలా...**

నూతన ఓటును పొందాలంటే ఓటు నమోదుకు సంబంధించి రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు, జనన ధృవీకరణ తల్లిదండ్రుల అఫడవిట్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ద్వారా పొందిన సంబంధిత పత్రాలను దగ్గరలోని మండల రెవిన్యూ కార్యాలయంలో అందజేయాలి. అలా అందజేసిన 15 రోజుల్లో పొందుపరిచిన ఆధారంగా వారికి నూతన ఓటర్ కార్డును లబ్దిదారునికి పోస్టు లేదా మీ సేవా కేంద్రాల్లో తీసుకోవచ్చు.

**ఓటు పుట్టుక ఇలా...**

ఓటు హక్కు వినియోగం క్రీ.పూ 139 నుంచి ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. పురాతన గ్రీక్ దేశంలో పగిలిన మట్టి పాత్రను ముక్కలను ఓట్లుగా గుర్తించేవారని, ప్రాచీన భారతదేశంలో క్రీ.శ 320లో తమిళనాడులో అరటి ఆకుల ద్వారా ఎన్నికలను నిర్వహించేవారు. ఈ పద్ధతికి కూడా వోలూ వ్యవస్థ అని పిలిచేవారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అమెరికాలో మొదటిసారి కాగితపు బ్యాలెట్లుతో మసాచ్ అనే సెట్స్‌లో ఓ చర్చి పాస్టర్ ఎన్నిక కోసం వినియోగించారు. ఆయా దేశాల్లో వారి వారి రాజ్యాంగాల పరిపాలన విధానానికి అనుగుణంగా ఓటు హక్కుతోనే వార్డు మెంబర్లు నుంచి రాష్ట్రపతి వరకు ఓటును వినియోగిస్తున్నారు. భారతదేశంలో 1952 సార్వత్రిక వయోజన ఓటు హక్కు వినియోగంలోకి వచ్చింది. గతంలో బ్యాలెట్ ద్వారా ఓటు వేసేవారు. కాలానికి అనుగుణంగా ప్రధాన ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా ఓటును వేస్తున్నారు.

**ఈనెల 20,21న ప్రత్యేక క్యాంపెయిన్‌లు నిర్వహణ...**

జాతీయ ఓటర్ల దినోత్సవంపై కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పలుమార్లు నోడల్‌అధికారులు, సంబంధించిన అధికారులతో పలు సమావేశాలను నిర్వహించడంతో పాటు నూతన ఓటర్ల ప్రక్రియ, ఓటర్ల జాబితాలో తప్పుఒప్పులను ఎలా సరిచేయాలి వంటి వాటిపై అవగాహనను కల్పించారు. ఈ నెల 20, 21వ తేదిల్లో జిల్లాలో ని పలు పోలింగ్ కేంద్రాలవద్ద సంబంధిత అధికారులతో కలిసి నూతన ఓటర్ల ప్రక్రియపై ప్రత్యేక క్యాంపెయిన్‌ను నిర్వహించడం జరిగింది.

**రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలి....**



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి. రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును అందరు సద్వి నియోగం చేసుకోవాలి. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా భవిష్య త్తుకు పునాదులు వేసుకునేలా ఉండాలి. ఈ నెల 20, 21 రెండు రోజులపాటు జిల్లాలో ప్రత్యేక ఓటరునమోదు కార్యక్రమంను నిర్వ హించడం జరిగింది. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై గ్రామా ల్లో పెద్ద ఎత్తున ముందస్తు ప్రచారం చేయించి నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

**తేజస్ నందలాల్ పవార్, వనపర్తి జిల్లా కలెక్టర్**

**దేశ భవిష్యత్ యువత చేతిలో ఉంది...**



దేశ భవిష్యత్ యువత చేతితలో ఉందని ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని యువకులంతా ఉపయోగించుకుని తమను పాలించే వారిని స్వయంగా ఎన్నుకోవాలి. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు వేయాలి. ఓటు హక్కును వినియో గించుకోవడంతో పాటు ఓటు హక్కు గురించి గ్రామాల్లో తెలియని వారికి పూర్తిస్థాయిలో వివరించాల్సిన భాధ్యత యువతపై ఉంది.

**తిరుమల మహేష్, శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి ఛారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, వనపర్తి జిల్లా**

# ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సమావేశాలు..

### సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి పర్యటన..

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని నియోజకవర్గాలు మూడు రోజుల పాటు పాదయాత్ర చేయనున్నట్లు సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కో ఆర్డినేటర్‌గా ఉన్నారు. వారి సూచన మేరకు ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌ల రెండు ప్రాంతాలలో అతి త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్‌ల కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోబోతుందని ఆయన చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రాహుల్‌గాంధి ప్రధాని అవడం ఖాయమని ఆయన చెప్పుకొచ్చారు. రాహుల్‌గాంధి ప్రధాని అయ్యాక నారాయణపేట నియోజకవర్గానికి కావాల్సిన పనులు మంజూరు చేసుకొస్తానని చల్లా వంశీచందర్‌రెడ్డి మాటిచ్చారు. వంశీచంద్‌రెడ్డి ప్రసంగిస్తుంటే కిందున్న కార్యకర్తలు చప్పట్లు కొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నియోజకవర్గాలలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఎవరైనా విమర్శలు చేసిన వారిని మళ్లీ విమర్శలు చేయకుండా విజయంతో వారికి సమాధానం చేప్పాలన్నారు. పదేళ్ల మనలను విమర్శలు చేసినవారు ఇన్నేళ్ల ఇవ్వలేదు, గెల్చిన తర్వాత వచ్చి శాలువాలు కప్పుతున్నారన్నారు. ఈ పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ నాయకులు అరెస్టు చేసి తిప్పలు పెట్టినా అన్నింటికి ఓర్చుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను ఆయన అభినందించారు. ఎలాగైతే ఎమ్మెల్యేలను గెలిపించారో రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి ఇంఛార్జిగా ఉన్నారు. ప్రతి కార్యకర్త బాగా కష్టపడి పనిచేయాలని సూచించారు. మనందరి కోసం పని చేస్తున్న రాహుల్‌గాంధిని మనం ప్రధానిని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు వస్తాయన్నారు. తెలంగాణలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోనే ఎక్కువ మెజార్టీ వస్తుందని అన్నారు. రాహుల్‌గాంధి ప్రధాని అయిన వెంటనే నారాయణపేట నియోజకవర్గానికి కావలసిన పనులను చేయిస్తానని వంశీచంద్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు ప్రతి నియోజకవర్గంలో మూడు రోజులు పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. పాదయాత్రలో ప్రతిరోజు రెండు మండలాలు తిరగడం జరుగుతుందని మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం రెండు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చల్లా వంశీచంద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, ఎమ్మెల్యే శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డి, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజుగౌడ్‌లతో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

# సర్పంచుల పెండింగ్ బిల్లుల పై ముఖ్యమంత్రితో చర్చిస్తా....

### కల్యాణ లక్ష్మీ దరకాస్తుల పై ఎమ్మెల్యే సంతకాలు

### కొత్తకోట తాగునీటి సమస్య పరిష్కరిస్తాం....

### సర్వసభ్య సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్





సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్



కల్యాణ లక్ష్మీ దరకాస్తులపై సంతకాలు చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**కొత్తకోట, జనవరి 24, ప్రభాతవార్త :** మండల సర్పంచ్ పెండింగ్ బిల్లులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మండల ప్రజా పరిషత్ సమావేశపు హాల్లో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చిమని అన్నారు. ప్రమాణ స్వీకరం చేసిన రోజే రెండు పథకాలు విజయవంతంగా అమలు చేశామని 45 రోజులు కాకముందే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన రాద్ధాంతం చేస్తుందని ఇది వారి నిజ స్వరూపమని అన్నారు. కొత్తకోట పట్టణానికి త్రాగునీటి సమస్య ఏర్పడిందని ఈ విషయం నా దృష్టికి వచ్చిందని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే శంకర్ సముద్ర నుంచి సాగునీరు త్రాగునీటి బావిలకు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి మాట్లాడుతూ రైతు బంధు పథకం ఇందవరకు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో పడలేదని ఆదేవన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హామీలు ఈ ప్రభుత్వం అమలు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల రుణమాఫీపై ఈ ప్రభుత్వం ఇంత వరకు స్పష్టత ఇవ్వలేదని, ఆరు గ్యారెంటీలు

- మిగతా2లో..

# గార్లపాడు బ్రిడ్జి నిర్మాణ పూర్తికి కృషి చేస్తా..

### షేక్‌పల్లెలో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే భూమిపూజ

### గోపాల్‌దిన్నెలో పాఠశాల గదిని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**ఇటిక్యాల, జనవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామ సమీప వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేసినందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అదే విధంగా మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామ సమీపంలో 1 కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించే కొత్త బ్రిడ్జి నిర్మాణం పనులకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, స్థానిక సర్పంచ్ రవిందర్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అంతేకాక ఎర్రవల్లి చౌరస్తాలోని సింగిల్‌విండో కార్యాలయంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం గోపాలదిన్నె గ్రామంలో 9.50 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన పాఠశాల గదిని స్థానిక సర్పంచ్ రాధాకృష్ణరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ విజయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీన సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుండడంతో అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రాందేవ్‌రెడ్డి ఆధ్వర్యంలో 14 గ్రామాల సర్పంచ్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంగా గ్రామంలోని బోరవెల్లి మహేశ్వర్‌రెడ్డి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రంగారెడ్డి, షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణరెడ్డి, ఉపసర్పంచ్ పద్మమ్మ కృష్ణ, నాయకులు అనంతరెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సల్వారెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిసిలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు



కొత్త బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

### జాతీయ రహదారులకు భూ సేకరణ

# పనులు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరిగేషన్, రెవెన్యూ, జాతీయ రహదారి ఇంజనీర్లు, అధికారులతో భూసేకరణ, ఇరిగేషన్‌పనుల పురోగతిపై సమీక్షా నిర్వహించారు. ఎస్.ఎ ల్.బి.సి పాలమూరు, రంగారెడ్డి, ఉమా మహేశ్వర రిజర్వాయర్, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూ సేకరణ కారణంగా నిలిచిపోయిన పనులు, పునరావాస కేంద్రాల పురోభివృద్ధి, ఇతరత్రా సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లికేషన్స్, అడ్మిన్‌కు సంబంధించిన బడ్జెట్ ఈ.ఎన్.సి నుంచి విడుదల

- మిగతా2లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి..

**పలువురికి పరామర్శలతో పాటు పార్టీ భీమా చెక్కు అందజేత**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన నాగపురి అంజనేయులు రెండు ఎద్దులు ప్రమాదంలో మరణించాయి. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం గ్రామాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆంజనేయులుకి తాను స్వయంగా పెంచిన రెండు కోడెలను అందించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఉదారతకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామంలో చనిపోయిన పార్టీ కార్యకర్త వెంకటమ్మ కుమారుడు సాయికుమార్‌కు పార్టీ నుండి మంజూరు అయిన రూ.2 లక్షల రూపాయలు జీవిత భీమా చెక్ అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో 12వ వార్డు వడ్డే రమేష్ ఇటీవల ప్రమాదానికి గురై చేయి ఫ్రాక్చర్ అయింది. వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల, అశోక్, చెన్నారాములు, గౌని బుచ్చారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించాలని వినతి...



**కల్వకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 240 డబుల్ బెడ్‌రూం ఇండ్లకు గుర్తించిన లబ్దిదారులకు ఇండ్లు అప్పగించాలని కోరుతూ బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన 240 డబుల్ బెడ్‌రూం ఇండ్లకు గత ప్రభుత్వంలో కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఇండ్లకు కరెంట్, మంచినీటి సౌకర్యాలు త్వరలో ఏర్పాటు చేసి ఎంపిక చేసిన లబ్దిదారులచే గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎవరైన ప్రలోభాలకు పెడితే వారిని నమ్మి మోసపోవద్దని, ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ లబ్ధిదారులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు సైదులు, తాహేర్‌అలీ, సూర్యప్రకాష్‌రావు, నాయకులు శ్రీను, వెంకటయ్య, నక్క ప్రదీప్, శివప్రకాష్; సాయిబాబు, శ్రీను, శేఖర్, సైదులు, అశోక్ తదితరులు ఉన్నారు.

## జననాయక్ కర్పూరి ఠాగూర్‌కు ఘన నివాళులు..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** బీహార్ మాజీ సీఎం దివంగత నేత కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించడం హర్షనీయమని నాయి బ్రాహ్మణ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా గౌరవ అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయి బ్రాహ్మణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ వెనుకబడిన కులాల కోసం నిరంతరం చేసిన మహానీయుమి జననాయక్‌గా జనం పిలుచుకుంటారని, ఆయన కృషిని గుర్తిస్తూ శత జయంతి సందర్భంగా భారతరత్న అత్యున్నత బిరుదు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. భారతమాత ముద్దుబిడ్డగా భారతరత్నగా నిలిచిన కర్పూరీ ఠాకూర్ గారికి యావత్ నాయి బ్రాహ్మణ సమాజం పక్షాన జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సదుర్ల తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, యం.శివుడు, బాలస్వామి, శేఖర్, యస్.బాలస్వామి, సత్యనారాయణ, శ్రీశైలం, ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## చెకుముఖి సైన్స్ టాలెంట్ పరీక్షలు..



**కల్వకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8,9,10వ తరగతుల విద్యార్థులకు చెక్‌ముచ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను రాయించాలని ఎంఈఓ బాసు నాయక్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి ప్రశ్న ప్రతాన్ని ఎంఈఓ విడుదల చేసి విద్యార్థులకు తగు సలహాలు, సూచనలు అందించారు. జనవిజ్ఞాన వేధిక, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చెక్‌ముచ సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎంఈఓ తెలిపారు. మండల స్థాయిలో టెస్ట్ ఈ నెల 27న నిర్వహిస్తామని, పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు మండల స్థాయిలో తప్పకుండా హాజరు కావాలన్నారు. కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణ, జన విజ్ఞాన వేధిక నాయకులు రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ధర్మేందర్, కన్నాజీ, భాస్కర్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు..

**క్యాలెండర్ను ఆవిష్కరించిన...రమాకాంత్**



**గోపాల్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త :** గోపాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. అంతకుముందు ప్రధాన ఉపాధ్యాయులు రమాకాంత్ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయు లు మాట్లాడుతూ ఈ నెల 27 న గోపల పేట రేవల్లి మండలాలలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు గోపాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తామని ఇందులో గెలుపొందిన వారిని బహుమతులు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి శేషయ్య యాదగిరి భీముడు సంధ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారులకు భూ సేకరణ

## పనులు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేయించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజీ 29 క్రింద అవసరమైన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్యాకేజీ 30కి సంబంధించి డిపీఆర్ ప్రకారం ఆమోదిత అలైన్‌మెంట్ ప్రకారం పనులు కొనసాగించాలని సూచించారు. మార్కండేయ రిజర్వాయర్‌పై సమీక్షిస్తూ భూ సేకరణ పనులు పీ.ఎన్.స్టేజ్‌లో ఉన్న వాటికి అవార్డు స్టేజ్‌కి తీసుకొని రావాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ముంపు బాధితుల కొరకు వారికి దగ్గరనే ఉన్న నల్గొండ జిల్లాలో పునరావాసం కల్పించేందుకు స్థలం కేటాయిస్తే ముంపు బాధితులతో మాట్లాడి తరలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయమై నల్గొండ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లాకు సంబంధించిన ఈ.ఈ ఇరిగేషన్‌ను సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుంచి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి జిల్లాలో 79.3 కిలో మీటర్ల మేరకు సాగనున్న రహదారి విస్తీర్ణ పనులకు 110 హెక్టార్ల భూ సేకరణఖు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 60 హెక్టార్ల భూ సేకరణ అవార్డు కాగా, ఇంకా కావాల్సిన 50 హెక్టార్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన జాతీయ రహదారి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ఇతరత్రా పనుల విషయంలో ఎప్పటికప్పుడు రెవెన్యూ, ఇరిగేషన్, జాతీయ రహదారి శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, కే.సీతారామారావు, పాలమూరు రంగారెడ్డి ఎస్సీ సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాసులు, అచ్చంపేట ఆర్డీఓ గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజు, ఇరిగేషన్ ఈఈలు మురళి, సంజీవరావు, జాతీయ రహదారి ఈఈ కల్వకుర్తి రాజేందర్, డి.పీఆర్ఓ సీతారాం, వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏఈలు, డీఈలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లుల పై ముఖ్యమంత్రితో చర్చిస్తా....

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అమలు గురుంచి మాట్లాడడమే తప్ప అమల్లో లేదని సభలో మాట్లాడారు. ముందుగా అధికారుల వివిధ గ్రామ సర్పంచుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం కొత్తకోట పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మీ దరకాస్తులపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సంతకాలు చేశారు. ఎంపీపీ గుంత మౌనిక, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, తహాశీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అల్లభాషా ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పైశాచిక ఆనందం పొందిన బీఆర్ఎస్...

**- బిల్లులు రాక నరకయాతన పొందిన సర్పంచ్‌లు...**

**- సర్పంచ్‌ల సేవలు మరువలేనివి...**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వంగూరు, జనవరి 24 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు నానా అవస్థలు పడుతుంటే బిల్లులు అందించడం మానేసి పైశాచిక ఆనందం పొందారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దుయ్యబట్టారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని రైతు వేధికలో ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల పదవి కాలం ముగియనుండటంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామాల సర్పంచ్‌లకు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాలాభివృద్ధి కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చుకునేందుకు సర్పంచ్‌లు ఎంతో శ్రమించి పనులు నిర్వహించినప్పటికి బిల్లులు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వం వహించడం వల్ల సర్పంచ్‌లు చేసిన అప్పులు తీర్చలేక సతమతమవుతున్న అనాటి ప్రభుత్వానికి కనిపించలేదా అని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యను విని పరిష్కారానికి ముందడుగు వేసిన వారే నాయకుడవుతారని ఆయన పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో ప్రజలతో కలిసి పనులు పూర్తి చేయాలని ఆయన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గత 5 సంవత్సరాల్లో పడిన ఇబ్బంది సర్పంచ్‌లు ఎప్పుడు కూడా పడలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయాన ఈ మండల వాసి కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు. వంగూరు మండలం ఉల్పర వద్ద గత ప్రభుత్వంలో రద్దైన బ్రిడ్జిని తిరిగి ఏర్పాటు చేసేందుకు రూ.35కోట్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. 100 ఎకరాల భూమిలో పరిశ్రమలు నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. వంగూరు మండలాన్ని రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి పర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. రూ.35 కోట్లతో కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగాపూర్ గ్రామంలో రూ.3.50కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా వంగూరు మండలంతో పాటు అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అందరు భాగస్వాములు కావాలన్నారు.

**ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం..**

వంగూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను రూపుమాపడానికి ఆడ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు దాటిన ఆడబిడ్డలకు మాత్రమే వివాహాలు చేయాలన్నారు. మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, తహసీల్దార్ కిరణమై, ఎంపీడీఓ విజయభాస్కర్, సింగిల్‌విండో చైర్మన్లు సురేందర్‌రెడ్డి, గుర్వయ్యగౌడ్, కోఆప్షన్ సభ్యులు హామీద్, వైస్ ఎంపీపీ సంధ్య, ఎంఈఓ శంకర్‌నాయక్, వ్యవసాయాధికారిణి తనూజరాజ్, సర్పంచ్‌లు లావణ్యఎల్లగౌడ్, అల్వాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లయ్య, ఎంపీటీసీ రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పూజితరాజ్, అంజి, బక్కయ్య, లింగమ్మ, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి..



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్



హాజరైన అధికారులు

**నారాయణపేటప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీకళాశాలలో యాంటి డ్రగ్‌కమిటీలను ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి గదిలో మాదకద్రవ్యాల నిషేధం (యాంటి నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయిసాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలోని మక్తల్, మద్దూరు పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదయ్యాయని ఇకపై జిల్లాలో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో గజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ తెలంగాణగా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. అందుకోసం రాష్ట్రస్థాయిలో యాంటీ నార్కోటిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో ఒక డిఐజి, జిల్లా స్థాయిలో పోలీస్ ఉన్నతాధికారులను ప్రత్యేకంగా నియమించిందని తెలిపారు. మన జిల్లాలో గంజాయి సాగులేదని చెప్పడానికి వీలు లేదని, మక్తల్, మద్దూరు పోలీస్ స్టేషన్లలో గంజాయి పట్టివేతకు సంబంధించి కేసులో నమోదైన విషయాన్ని డీఎస్పీ గుర్తు చేశారు. వ్యవసాయ, రెవెన్యూ, ఎక్సైజ్, పోలీస్ శాఖలు సంయుక్తంగా పనిచేసి జిల్లాలో గంజాయి సాగును నిరోధించాలన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్, డినరగ్ కళాశాలలో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి ఆయా కమిటీల నేతృత్వంలో మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని మక్తల్ జూనియర్, డిగ్రీ కళాశాలలో నాలుగు యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారని, మిగతా అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇకపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన యాంటి నార్కోటిక్ సమన్వయ సమావేశాలు జరుగుతాయని, అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్ర స్థాయిలో నిఘా పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల

# కనుగుణంగా జాతీయ బాలికా దినోత్సవం..



మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

**నారాయణపేటప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతిగౌడ్, డి.దత్తాత్రేయ, నాగేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్, న్యాయవాది రాఘవీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న భారతదేశం జాతీయ బాలికా దినోత్సవం జరుపుతోంది. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ బాలుర, బాలికల మధ్య అసమానతలను దూరం చేసేలా విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం. కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ అలాగే బాలికల సంఖ్యను పెంచేందుకు ఏం చేయాలో వివరించారు. దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలపై, ఆడపిల్లల హక్కుల గురించి, బాలికలకు తగినరక్షణ, ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో చర్చించారు. ఆడపిల్లల పట్ల తల్లిదండ్రుల ఆలోచనా ధోరణి మారాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. అమ్మాయిల రక్షణ కోసం కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక పథకాలు కూడా పెట్టాయి. వాటిలో ముఖ్యమైనవి ధనలక్ష్మి పథకం, కేంద్రం బంగారుతల్లి, కళ్యాణలక్ష్మి, భాగ్యలక్ష్మి, లక్ష్మియోజన, సురక్ష యోజన వంటి పథకాలగురించి తెలియజేసారు. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

### వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను నిర్మాణ

# రంగా కార్మిక వర్గానికి ఖర్చు చేయాలి అని డిమాండ్...



భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్నా పుట్ట ఆంజనేయులు

**వనపర్తి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త :** వనపర్తి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వెల్ఫేర్‌బోర్డులో ఉన్ననిధులను నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయాలని భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నాడు వనపర్తిలోని సిఐటియు కార్యాలయంలో ఉపాధ్యక్షులు కే వెంకటయ్య అధ్యక్షతన భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గాన్ని కష్టాల్లోకినెట్టి చర్యల్లో భాగంగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చిందని వారు విమర్శించారు. ఎనిమిది నుండి 12 గంటల పని విధానం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం ప్రారంభించిందని కార్మికుల కష్టాలను సొమ్ము దోచుకునేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చట్టాలలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 1996 చట్టం వలన కార్మికుల 1979 చట్టం రద్దు చేయడం ద్వారా దేశంలో ఉన్న పది కోట్లకు పైగా నిర్మాణరంగా కార్మికులకు రాష్ట్రంలో 25 లక్షల పైగా ఉన్న నిర్మాణ రంగా కార్మికులకు పోరాడి సాధించుకున్న హక్కులు హరించుకుపోయాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వెల్ఫేరు బోర్డులో ఉన్న నిధులు కార్మికుల కొరకు ఖర్చు చేయాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికుడికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి 6000 నెలకు పెన్షన్ అమలు చేయాలని స్కాలర్షిప్లు అమలు చేసి ఆదుకోవాలనివారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను లేబర్ కార్డులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నెల 26న వనపర్తిలో జరిగే కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై వాహనాల ర్యాలీ ఉంటుందని కార్మికులందరూ ఏకతాటిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణసహాయకార్యదర్శి ఓంకారు నరేందరువసంత్ ఉపాధ్యక్షులు రాబర్ట్‌నాగరాజు నరసింహ బలరాం గోవిందు వెంకటన్న శీను కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ స్కూల్లో ఘనంగా బాలికాల దినోత్సవ వేడుకలు..





సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు వారి యొక్క నమూనాలను ప్రదర్శించి ఆటో గ్రాపు ఇస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త :** మహిళా, శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం కస్తూరిబా గంధీ స్కూల్ వనపర్తిలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీ సంచిత్ గాంగ్వర్ హాజరు కావడం జరిగింది. ముందుగా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా, అడిషనల్ కలెక్టర్ సంతక సేకరణ దానిపైన సంతకం చేయడం జరిగింది, జిల్లా అధికారులు ఉపాధ్యాయులు సంతకాలు చేశారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు వారి యొక్క నమూనాలను ప్రదర్శించి వివరించడం జరిగింది. తరువాత అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బాలిక, బాలుడు తేడా అనేది ఉండదు అందరూ సమానమే అంటూ విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని దాని దిశగా కృషి చేయాలని మన భారతదేశంలో చూసుకున్నట్లయితే భారత రాష్ట్రపతి ఆటలలో సానియా మీర్జా సైనా నెహ్వాల్ పి.వి.సింధు ఇలా ఎందరో స్త్రీలు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వారు సాధించారు. మీరు కూడా జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సందేశాన్ని ఇవ్వడం జరిగింది. జాతీయ బాలిక దినోత్సవం వారంతా ఉత్సవాలలో భాగంగా వివిధ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ, వ్యాసరచన, డ్రాయింగ్, స్లోగన్ రైటింగ్, సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు బుక్స్‌ను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీరామ మహేశ్వరి రెడ్డి, డివైస్ ఓ, సుధీర్ రెడ్డి, జిసిడీ ఓ, సుబ్బలక్ష్మి, సిడిపిఓ కృష్ణ చైతన్య, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, కేజీబీవీ, ఎస్ఓ, లోహిత, డి సిపియు, సుమ, ప్రమీల, వివిధ పాఠశాలల నుంచి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులు

## ఎన్నికల నియమావళిని అనుసరించాలి..

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



**మక్తల్, జనవరి 24 ప్రభాతవార్త :** మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎంపి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీ నాయకులు అనుసరించాలని తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం....



**వనపర్తి ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త :** వనపర్తి మండల పరిధిలోని కిష్టగిరి గ్రామానికి చెందిన పెద్ద ముక్కుల నరేష్ ఆకస్మాతుగా గుండె పోటుతో ఇటీవల మృతి చెందాడు. వారి ఆర్థిక పరిస్థితి గురించి ఎన్‌టి ఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ రాములు యువజన నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకుని రాగ స్పందించిన సాయి యాదవ్ మృతుని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి రూ.10 వేలను ఆర్థిక సహాయం చేయడం తోపాటు పిల్లలచదువులకు సహాయాన్నిచేస్తానని హామీ ఇచ్చారు.

## మృతుని కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**పెబ్బేరు, జనవరి24, ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన వరుణ్ యాదవ్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శిం చి ప్రగఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, గౌని బుచ్చారెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, కౌన్సిలర్లు మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, చిన్న ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకు లు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువజన

## సంఘం నూతన అధ్యక్షుడిగా గట్టు నవీన్‌గౌడ్



**మూసాపేట, జనవరి 24 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరి ధిలోని సంకలమద్ది గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘం నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుని గ్రామ యువకులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా గట్టు నవీన్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా బడే నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## తాగునీటిపై సమీక్ష సమావేశం



తాగునీటి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కథలప్ప

వీపనగండ్ల, జనవరి 24, ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పరిస్థితుల పైన తాగునీటి సమస్యపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు మిషన్ భగీరథ వాటర్ సప్లై సమీక్ష సమావేశం ఎంపీడీవో కథలప్ప అధ్యక్షతన వివిధ గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటిఎత్తడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల పై సమీక్షించారు. గ్రామాలలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి జరగకుండా మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న వాటర్ సప్లై ఏదైతే ఉన్నదో సక్రమంగా ప్రతి ఇంటికి అందే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పైపులైన్లు ఎక్కడైనా లీకేజీ ఉంటే వాటిని సరి కోసం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన సమీక్షా సమావేశంలో త్రాగి నీటి పై కలెక్టర్ సీరియస్ గా ఉన్నారని ఎక్కడ కూడా అలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈలు దేవన్న మరియు రామాంజనేయులు ఎంపీ ఓ శ్రీనివాస్ కుమార్ఏపీవోశేఖర్‌గౌడ్‌పంచాయతీకార్యదర్శులుఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త : బుధవారం డిఆర్‌డిఓ ఈఈపిఆర్ ఎంపిడిఓ, ఎంపిఓ, ఏఈపిఆర్‌లతో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోస్గి, మద్దూరు మండలాలలో పర్యటించి నివేదిక సమర్పించా లన్నారు.

## భారతరత్న గ్రహీత బీహార్ మాజీ ముఖ్యమంత్రి 100వ శత జయంతి ఉత్సవాలు



కొత్తకోట జనవరి 24 ప్రభాతవార్త: కొత్తకోట నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతరత్న గ్రహీత బీహార్ మాజీ ముఖ్యమంత్రి 100వ పుట్టిన రోజు జయంతి వేడుకలు జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు యం.శ్రీరాములు నాయి, వనపర్తి నాయి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం, ఉపాధ్యక్షులు యం.వెంకటేశ్ నాయి, జిల్లా సంయుక్త కార్యదర్శి, జి.శంకర్‌నాయి, జిల్లా సలహాదారుడు, యం.రామస్వామి నాయి, జిల్లా కార్యదర్శి, ఎ.భాస్కర్ నాయి, కొత్తకోట నాయి బ్రాహ్మణ సేవాసంఘం గౌరవఅధ్యక్షుడు జి.భాస్కర్, అధ్యక్షులు య.యం.కృష్ణయ్య నాయి, సంయుక్త కార్యదర్శి జి.పెద్ద రాజేశ్ నాయి, కోశాధికారి జి.రాజేష్ నాయి, ప్రచార కార్యదర్శి జి.ఆర్.సందీప్ నాయి, ఎ.యం సత్య నారాయణ, ఎ.కుప్ప స్వామి, యం.రాములు, ఎ.మాసన్న, యం.సురేష్, జి.శ్రీనివాసులు, జి.రాజు, ఎ.ప్రసాద్, జి.రవి, ఎ.బాలకృష్ణ, జి.నరేష్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెబ్బేరు, జనవరి 24, ప్రభాతవార్త : నాయి బ్రహ్మణ సేవా సంఘం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు భారతరన్న మాన్య శ్రీ బీహార్ మాజీ ముఖ్య మంత్రి కర్పూరి ఠాకూర్ శత జయంతి ఉత్సవాలను బుధవారం సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిఎస్పి రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ, పాల్గొని కర్పూర ఠాకూర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు సుదుర్ల శంకర్, నారాయణ దాసు బాలకృష్ణ, శాగాపూర్ పరమేష్, సదుర్ల శాంతన్న, నారాయణ దాసు పరుశురాం, నారాయణ దాసు ఎల్లస్వామి, పులి రాజు, తిరుపతయ్య, పరమేష్, నాయి బ్రహ్మణ సేవా సంఘం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి నూతన క్యాలెండరు ఆవిష్కరణ



వనపర్తి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సముచిత కలెక్టర్ సమూచిత కలెక్టర్ సమూహిక సముదాయ భవనంలో గత డీఆర్‌డీఎ కార్యాలయంలో అప్పిలేట్ అధికారి నర్సింహుల సమాచాన అధికారి రసిద్‌లచేతుల మీదుగా సమాచార హక్కు వికాస సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు బాలరాజు ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌విఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై సమాచార హక్కు చట్టం ద్వారా న్యాయ పరమైన పరిష్కారం చేయడానికి అడిగిన సమాచారాన్ని ఇస్తే చట్టం ద్వారా న్యాయ పరమైన పరిష్కారం చేయడానికి అడిగిన సమాచారాన్ని ఇస్తే ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించుటకు విలుపడుతుందని కోరగా డీఆర్‌డీఎ నర్సింహ్మ ప్రజల సమస్య పరిష్కరించి మేలు చేస్తాం అంటే కోరిన సమాచారని తప్పకుండ ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాసామోని బాలరాజు, ఉపాధ్యాక్షుడు పులిజా బాలరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి మొల్గర చంద్రకుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జిల్లా కార్యవర్గసభ్యులు సమీర్‌వెంకటరమణ, వై భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



కల్వకుర్తిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాండ్ల వీరయ్య ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్ పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.3వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పరుశ రాములు, నాయకులు పాలెపు రాజేష్, శేఖర్, అంజి తదితరులు ఉన్నారు.

# భారత భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యత బాలికలదే

### -కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సుశీల



విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సుశీల



కల్వకుర్తి, జనవరి24 ప్రభాతవార్త: భారత భవితవ్యాన్ని నిర్ణయించే బాధ్యత బాలికల భుజాలపైన ఉందని కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సుశీల అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణం లోని సావిత్రిభాయి పూలే ఒకేషనల్ జూని యర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సుశీల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 1996 జనవరి 24 భారత తొలి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును జాతీయ బాలికల దినోత్సవంగా నిర్వహించుకుంటు న్నామని ఆమె తెలిపారు. బాలికలు అన్ని రంగాల్లో వెనుకబడకుండా ధైర ంగా ముందుకు సాగితేనే ఏ లక్ష్యాన్ని అయిన సాధించవచ్చునన్నారు. సమాజంలోని బాలికలపై చిన్నచూపు వద్దని బాలికలకు అండగా నిలుద్దామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ఆధ్వర్యంలో సబ్‌రిజిస్ట్రార్ సుశీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులచే కలిసి కేక్ కట్ చేసి బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులుప్రవళిక, రహమత్, నవీన్, అమీర్, సిద్ధార్థ, రాజు, విద్యార్థులు ఉన్నారు.

# ఎనీమియా ముక్త్ భారత్ మన లక్ష్యం : ఎంపిపి



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బిజినేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: రక్తహీనత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందిస్తూ ఎనిమియా ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల పాలెంలో బుధవారం ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డా. ఇక్బాల్ మాట్లాడుతూ శరీరంలో ఎర్ర రక్తకణాలు లేదా హిమోగ్లోబిన్ తగ్గడమే రక్తహీనత దీన్నే ఎనిమియా అంటారని చెప్పారు. రక్తహీనతను తొలిదశలో గుర్తించడం కష్టమే. కాని ఆ ప్రభావం శరీరంపైనా, మెదడుపైనా తీవ్రంగా ఉంటుందని, జ్ఞాపకశక్తి మందగించడం, మాటలు సరిగా రాకపోవడం వంటి లక్షణాలను గుర్తించవచ్చని చెప్పారు. మనదేశంలో 25,40 శాతం పిల్లలు వివిధ వయసులలో రక్తహీనతను గురవుతున్నారు. దీంతో కండ్లు, గోళ్లు తెల్లగా మారతాయి. ఆకలి బాగా తగ్గిపోతుందని వివరించారు. నివారణ కోసంఐరన్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు, ఎండు ఫలాలు, దానిమ్మ, చిక్కుళ్లు, మాంసాహారం తీసుకోవాలని చెప్పారు. పిల్లలందరికి ఐరన్ మందులు ఇవ్వాల్సిన అవసరముంది. భారత ప్రభుత్వం ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వారానికి రెండుసార్లు, ఆరు నెలల వయసు నుంచి ఐదు సంవత్సరాల వారికి ఐరన్ సిరప్, 6 నుంచి 19 సంవత్సరాల వారికి ఐరన్ మాత్రలు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆనంద్‌గౌడ్, మదన్‌మోహన్‌రెడ్డి, గౌస్ మైనొద్దిన్, వినోద్, నరసింహులు, పద్మజ, రేవతి, వెంకటయ్య, రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.

# చిన్నారులకు ఉత్తమమైన విద్యను అందించాలి

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ● అంగన్వాడీలకు ఆర్డర్ కాపీలను అందజేత



అంగన్వాడీలకు పదోన్నతిని పొందిన ఆర్డర్ కాపీలను అందచేస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఉత్తమమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గ ప్రాజెక్ట్ పరిధిలోని మినీ అంగన్వాడీలలో విధులు నిర్వహించే టీచర్లను అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం పదోన్నతిని కల్పించింది. ఈ సందర్భంగా వనపర్తి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 27 మంది టీచర్లు విధులు నిర్వర్తిస్తుండగా మొదటి విడతగా 19 మంది టీచర్లకు పదోన్నతి కల్పిస్తూ జారీచేసిన ఆర్డర్ కాపీలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులు పొందిన టీచర్లు విద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధన అందించాలని విద్యార్థులకు పూర్వపు విద్యనే భవిష్యత్తు మార్గాలను నిర్దేశిస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణ చైతన్య సూపర్వైజర్లు హాజీరా, జ్యోతి, సుధా, ఈదమ్మలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోత వల్ల అంధకారంలో వనపర్తి



సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎస్ఈ వారి కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న వివిధ కాలనీ వాసులు

వనపర్తి టౌన్ జనవరి 24 ప్రభాతవార్త: నిన్న రాత్రి 8 గంటలకు కరెంటు పోయింది. బుధవారం ఉదయం 11 గంటల వరకు కూడా కరెంటు రాలేదు అప్రకటిత విద్యుత్ కోతకు సంబంధించి టిఎస్ఎస్‌పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎస్ఈ వారి కార్యాలయంలో కలవడం జరిగింది. కరెంటు పోవడం వల్ల ఎగ్జామ్స్ టైం కాబట్టి పిల్లలకు చాలా ఇబ్బంది అవుతుంది. అదే విధంగా పీర్లగుట్ట గాయత్రి కాలనీ మెట్టుపల్లి అనేది ఒక స్లమ్ ఏరియా కాబట్టి కరెంటు లేకపోవడం వల్ల విషపురుగులు వచ్చే ప్రమాదం ఉందని వారికి తెలియజేయడం జరిగింది. అదే విధంగా మెట్టుపల్లి ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేసి కరెంటు వైర్లు మరిచారని గాయత్రి కాలనీ విపరీతంగా పెరిగిపోతుందని అందుకు తగ్గట్లు స్తంభాలు లేవని అక్కడ ఒక ట్రాన్స్ఫార్మర్ అదే విధంగా విద్యుత్ స్తంభాలు కావాలని ఎస్ఈ వివరించడం జరిగింది. అదే విధంగా ఆరవ వార్డుకు వచ్చే కరెంటు లైన్ చాలా పురాతనమైంది. అతి పెద్ద లైను యొక్క లైను అప్పయిపల్లి నర్సింగాయపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మీదుగా పాత బజార్ హరిజనవాడ రాయగడ్డ గాంధీ చౌక్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు పానుగల్ రోడ్డు మెట్టుపల్లి వరకు విస్తరించి ఉంది అతి పురాతనమైనటువంటి ఈ యొక్క లైన్ ఎండా కాలం పూట ఎక్కడ చిన్నగా బ్రేక్ డౌన్ అయిన కూడా రోజుకు నాలుగైదు సార్లు కరెంటు తీస్తారు మార్చి ఏప్రిల్ వరకు పిల్లలకు ఎగ్జామ్స్ టైం కాబట్టి ఆ పురాతన లైన్ నుంచి మిమ్మల్ని ఆర్డిఓ ఆఫీసు దగ్గర కొత్తగా ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్‌కు కలెక్షన్ ఇవ్వవలసిందిగా ఎస్ఈకోరడం జరిగింది. అదే విధంగా వనపర్తి పట్టణ ఏఈ మేడం ని కూడా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు సమస్యల సాధన కమిటీ సభ్యులు నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి జిల్లా వై.కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ చైర్మన్ దాస్ నాయక్ షేక్ షావలి బాలే సహా అహమ్మద్, నవీన్, వెంకటేశ్, శివ, బబ్బి, చందు, చైతు, రమేష్, నందిమల్ల, నిచల్, చంద్ర తదితరులు ఉన్నారు.

# తాగునీటి పంప్ హౌస్‌ను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



పరిశీలిస్తున్న అధికారులు

కొత్తకోట, జనవరి 24, ప్రభాతవార్త: అభివృద్ధి చెందుతున్న కొత్తకోట పట్టణానికి ఏదో విధంగా త్రాగు నీటి కొరత ఏర్పడుతూనే ఉంది. పాలెం బ్రిడ్జి పెద్దవాగులో వరప్రదాయినిగా ఉన్న పంప్ హౌస్ ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. గత 25 సంవత్సరాల క్రితం10 గంటల భూమిని పెద్ద మనసుతలో చెలిమిళ్ళ గోపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి లు గ్రామ పంచాయతీకి ఇచ్చారు. అప్పుడు నిర్మించిన పంప్ హౌస్ కు ఇంతవరకు నీటి కొరత సమస్య లేనేలేదు. కానీ గత నెల నవంబర్ నుండి ఎన్నడూ లేనివిధంగా తీవ్రమైన నీటి కొరత ఏర్పడింది. దీంతో కొత్తకోట పట్టణంలోని పలు కాలనీల ప్రజలు నీటి కొరతతో అవస్థలు పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ చైర్మన్ సుకెసిని విశ్వేశ్వర్ త్రాగు నీటి ఎద్దడి సమస్యను కలెక్టర్‌కు విన్నవించడంతో కలెక్టర్ ఆదేశాలతో బుధవారం ఇరిగేషన్ డీఈ, ఈఈ, లు వాగులోగల పంప్ హౌస్ ను సందర్శించి శంకర సముద్రం చెరువులోని నీరు వాగు ద్వారా పంప్ హౌస్ కు త్వరగా చేరుకునే మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరలో తాగునీరు వదిలే విధంగా పై అధికారులను సంప్రదించి అన్ని చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గతంలో ఈ పంప్ హౌస్ నుండి పట్టణానికి గతంలో కరెంటు కొరత ఉన్నా కూడా జనరేటర్ సహాయంతో నీరు సరఫరా చేసిన చరిత్ర ఈ పంప్ హౌస్ ది. కానీ వాగులో గత నవంబర్ నెల నుండి నీరు అడుగండిపోవడంతో మున్సిపల్ సిబ్బంది శ్రమించి పలు ప్రైవేటు బోరుబావిల నుంచి పంపు హౌస్‌కు కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేసి నింపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా నీరు సరిపోవడం లేదు. ఏదిఏమైనా శంకర సముద్రం చెరువు నీటిని వాగులోకి పది రోజుల వ్యవధికొకసారి వేసవి ముగిసే వరకు వదిలితే తప్ప కొత్తకోట పట్టణానికి తాగునీటి కష్టాలు తీరేలా లేవు. మున్సిపల్ చైర్మెన్ సోకేశిని విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది, శివ, పెంటన్న, శీను, బాబా వీరి వెంట ఉన్నారు.

## జోగులాంబ ఆలయానికి విరాళం

### ఆలయ అభివృద్ధి కోసం రూ.4లక్షల చెక్కు అందజేసిన భక్తుడు

అలంపూర్ జనవరి 24 ప్రభాతవార్త: ఐదవ శక్తి పీఠమైన అలంపూర్ శ్రీజోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి కొరకు బుధవారం ఓ భక్తుడు భారీ విరాళం ఇచ్చారు. కర్నూలు పట్టణానికి చెందిన కెఎంసి కంపెనీకి చెందిన కవిత ప్రభాకర్ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం డిడి రూపకంగా రూ.4 లక్షల రూపాయలను అందజేశారు. ఈ మేరకు అట్టి డిడి ని ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య నాయుడుకి అందజేశారు. ఆలయాల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అభివృద్ధి కొరకు తన వంతు సాయంగా ఇచ్చినట్లు ప్రభాకర్ తెలిపారు. అనంతరం అమ్మవారికి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి సహకరించిన ఆయనను ఆలయ చైర్మన్ అధికారులు అభినందించారు.



## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



కృష్ణ, జనవరి24 ప్రభాతవార్త: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రిష్ణ కస్తూర్భా విద్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, నాటికలు ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ఎస్ఓ పాలిని థెరిస్సా ప్రసంగిస్తూ ప్రతి ఒక్క బాలిక వారి లక్ష్యాలు సాధించే విధంగా విద్యనభ్యసించాలని, సామాజిక వికాసానికి బాలికలకు విద్య ఎంతో తోడ్పడుతుందని ఇంకా బాల్య వివాహాలు బాల బాలిక సమానత్వ గురించి అవగాహన కల్పించబడుతుంది. ప్రతి ఒక్క బాలిక చదవాలని ప్రతి ఒక్క ఇల్లు ఎదగాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పద్మ, జ్యోతి, షాజహాన్, సునిత, గిరిజారాణి, శోభారాణి, తిరుపతమ్మ, శశికళ, శాంత, ఇందిర, అశ్విని, అరుణశ్రీ, అమినా, పారిజాత పాల్గొన్నారు.

## ఇంటి పన్నును సకాలంలో పూర్తి చేయాలి



అలంపూర్ జనవరి 24ప్రభాతవార్త: ఇంటి పన్నులు సకాలంలో పూర్తి చేసేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రమణరావు అన్నారు. బుధవారం మానవపాడు మండల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి పంచాయితీ కార్యదర్శుల సమావేశం ఎంపీడీవో రమణరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయితీయందు పంచాయితీ కార్యదర్శులు వారికి నిర్దేశించిన ఇంటి పన్ను నూరుశాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని 2024న25 ఆర్థిక సంవత్సరంనకు జిపిడిపి యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఆన్‌లైన్ నమోదు పూర్తిచేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఈ నెల 27వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయితీలో రెగ్యులర్‌గా చెత్త సేకరణ చేస్తు అట్టి చెత్తను ఎప్పటికప్పుడు చేసి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారు చేయాలని ప్రతి గ్రామపంచాయితీలో నెలకొల్పబడిన నర్సరీల యందు జర్మినేషన్ 100 శాతం వచ్చే విధంగా చూడాలని నిర్దేశించిన సమయంలో మొలకెత్తని వాటి ప్రదేశంలో మళ్లీ విత్తనాలు వేసి నూరుశాతం జర్మినేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా నుండి చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు వచ్చి గ్రామాలలో ప్రతి మాసం రెండవ మంగళవారం తప్పకుండా విసివిసీ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో బడి ఈడు పిల్లలు బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని అలాగే చిన్నపిల్లలు పనులకు కాకుండా చదువుకునే విధంగా ప్రోత్సాహించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్‌కు ఎంపికైన అనూస్ స్కూల్ చిన్నారి



గోల్డ్ మెడల్‌కు ఏంపికైన చిన్నారి సహస్రరెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ స్కూల్‌లో 2వ తరగతి చదువుతున్న జి.సహస్రరెడ్డి ఇంటర్నేషనల్ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2000 నగదుతో పాటు గోల్డ్ మెడల్ సాధించింది. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో చిన్న పిల్లలకు నిర్వహించే పోటీ పరీక్షలలో ఆమె మ్యాథమెటిక్స్‌లో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి 1000 నగదు పురస్కారంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు పొంది సిల్వర్ మెడల్ సాధించింది. అలాగే సైన్స్‌లో 40 మార్కు లకు గాను 33 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో 50 రీజినల్ స్థాయిలో 47 వ ర్యాంకు జోనల్ స్థాయిలో 37వ ర్యాంకు పాఠశాల స్థాయిలో 4వ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్ కు ఎంపికైంది. అలాగే ఇంగ్లీష్ పోటీ పరీక్షలో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో నాలుగవ ర్యాంకు రీజి నల్ స్థాయిలో నాలుగవ ర్యాంకు జోనల్ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి 1000 నగదు పురస్కారంతోపాటు జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందం చిన్నారి సహస్ర రెడ్డిని అభినందించారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు పురస్కారంతో పాటు గోల్డ్ సిల్వర్ మెడల్స్ ఇవ్వనున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

బాలానగర్, జనవరి 24 ప్రభాతవార్త: జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి చేతుల మీదుగాపలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలకు గురువారం ఉదయం9 గం.లకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని చింతకుంట తండా సర్పంచ్ రేణుక భాస్కర్‌నాయక్ పేర్కొన్నారు. గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవంతో పాటు స్మశాన వాటిక, పల్లె ప్రగతితదితరఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీలోని వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభి మానులు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## సీఎంను కలిసిన టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ



బాలానగర్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రాబట్టినందుకు చాలా సంతోషంగా ఉందని టిపిసిసి ప్రతినిధి, స్టేట్ కో ఆర్డినేటర్ నందమోని దత్తాత్రేయ పేర్కొన్నారు. బుధవారంఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెరుగుతాయని, యువతకు ఉద్యోగ పరంగా అలాగే పారిశ్రామిక పరంగా రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని దత్తాత్రేయ అశాభావం వ్యక్తం చేశారు.

## పాలెం వజ్రోత్సవాలకు విసికి ఆహ్వానం

బిజినేపల్లి, జనవరి24 ప్రభాతవార్త: పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవాలకు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ లక్ష్మికాంత్ రాథోడ్‌ను ఆహ్వానించినట్లు కె.మోహన్‌బాబు తెలిపారు. పాలెం పూర్వ విద్యార్థుల సంఘం తరపున 28న పాలెంలో జరగబోయే వజ్రోత్సవాలకు రావాలని విసిని ఆహ్వానించగా వారు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. ఆహ్వానించిన వారిలోఅల్యూమిని సెక్రెటరీ కసిరెడ్డి గోపాల్‌రెడ్డి, డా. అనుపటి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

బిజినేపల్లి, జనవరి24 ప్రభాతవార్త: మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందిన నగదుతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కృష్ణయ్య సూచించారు. పాలెం మంగళూరు గ్రామాల్లో రూ. లక్ష ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల యూనిట్ గ్రౌండింగ్ బుధవారం ఎంపిడిఓ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా ఎదగాలని ఎంపిడిఓ సూచించారు. లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న ఆటోమొబైల్, సెల్‌ఫోన్, హోటల్, బేకరీ దుకాణాలను పరిశీలించారు. లబ్ధిదారులు కొనసాగిస్తున్న యూనిట్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది సుధీర్ పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

## ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

● జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



ఓటరు జాబితాపై తహసీల్దార్‌లతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,జనవరి 24 ప్రభాతవార్త:** ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరిచేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తహసిల్దార్‌లు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్‌లు వారి మండల పరిధిలోని ఓటరు జాబితా సవరణలో మండల సమావేశాలు నిర్వహించి జాబితా వెరిఫికేషన్ చేసి సరిచేయాలని అన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారులకు సహకరించి ఓటరు జాబితాలో తప్పులకు ఆస్కారం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్ ప్రారంభించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్,జనవరి 24,ప్రభాతవార్త:** బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు సూర్యవంశం.మునికుమార్,శిరీష దంపతులు జమ్మిచెట్టు దగ్గర ఏర్పాటు చేసిన టీ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు.బి.ఆర్.ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.పూజా నిర్వహణ అనంతరం టీ సేవించి నిర్వాహకులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ నాయకులు పాకనాటి.కృష్ణ, సదుర్ల. రమేష్,గులాంఖాదర్,గంథం,పరంజ్యోతి,బొడ్డుపల్లి,పరుశరాం,ఖాన్,స్టార్.రహీమ్,ఇమ్రాన్,శరవంద,యువత అధ్యక్షులు సూర్యవశం.గిరి, చిట్యాల. రామ,బాలరాజు,మోహన్‌యాదవ్,రాజోలి.నిరంజన్ పాల్గొన్నారు.

## నేడు హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో బూత్‌స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య

**రాజాపూర్,జనవరి 24 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల బూత్ ఏజెంట్లకు నవంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి గ్రామంలోని పోలింగ్ బూత్‌లలో కూర్చున్న ఏజెంట్లు హాజరు కావాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం 11 గం.ల వరకు రాజాపూర్ మండల కేంద్రానికి అందరు చేరుకోవాలని అక్కడి నుండి హైదరాబాద్ ఎల్బీ స్టేడియానికి వెళ్లడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గం.లకు పిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి దీపాదాస్ మున్షితో కలిసి ఆయన కార్యకర్తలతో భవిష్యత్తు కార్యాచరణ గురించి మాట్లాడనున్నట్లు కత్తెర కృష్ణయ్య తెలిపారు.

## రోడ్డు నియమాలపై అవగాహన



**అలంపూర్ జనవరి24 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు మానవపాడు మండల శివారులో ఎస్సై రాము ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరదన్నారు. ప్రైవేట్ వాహనాల్లో పరిస్థితికి మించి ఎక్కించుకోవడం అతివేగం చేయరాదని సూచించారు. హెల్మెట్ పెట్టుకున్న వాహనదారులకు గులాబీ పూలు ఇచ్చి అభినందించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది ఏఎస్సై వెంకటయ్య పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ



**వెల్దండ, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని అజిలాపూర్ గ్రామంలోని యూపీఎస్ పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దగోని నిర్మల రమేష్ గౌడ్ పాఠశాలకు సౌండ్ బాక్స్‌ను అందించారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని రమేష్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బీరప్ప, ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజ్, మాజీ ఉప సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, మొగులయ్య, మల్లేష్, రవికుమార్, పరమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన బోగరాజు శ్రీను మంగళవారం రాత్రి కిష్టంపల్లి వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొట్ర గ్రామసేవా సమితి సభ్యులుపొనుగోటి రవీందర్‌రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కడారి రవీందర్‌యాదవ్, బాల్‌చంద్రయ్య, వెంకటయ్య, శివమ్మ, దస్తగిరితో పాటు తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుకుందాం!

### బడిని బాగు చేసుకుందాం...

### పూర్వ విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి పిలుపు

### ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల సందర్శన

### విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట, ముచ్చట

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిచద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో రిపేర్‌లో జరిగిన లోపాల వలన సీలింగ్ పెచ్చులు ఊడిపోవడంతో పాఠశాలను ఆయన బుధవారం ఉదయం సందర్శించారు.ఒకవేళ విద్యార్థులు ఆ సమయంలో తరగతి గదిలో ఉండి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు డిఇఓ రవిందర్‌కు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ బాసిత్‌ను, మున్సిపల్ ఇంజనీర్ బస్వరాజ్‌ను, డిఇ బెంజిమెన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగది లేకపోవడం వల్ల వర్షాకాలంలో ఇబ్బంది జరుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే షెడ్ తయారీకి ఖర్చు ఎస్టిమేట్‌ఇవ్వమని డీఈఓను ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన ప్రధాన ఆచార్యుని, సిబ్బందిని కోరారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గాను, స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలపై సంతృప్తి లేదని, ఈ సంవత్సరం 100శాతం ఫలితాలు సాధించేందుకు అవసరమైన స్పెషల్ తరగతులు నిర్వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎంతో మందికి విద్యాదానం ద్వారా భవిష్యత్తును ప్రసాదించిన ఈ విద్యాలయాన్ని బాగుచేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. నా వంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, మున్సిపల్ ఇంజనీర్లు బస్వరాజు, బెంజిమన్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, సాయిబాబా,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, ఢిల్లీ ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లురవిలను సన్మానించిన నేతలు



ఎనుముల తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న నేతలు



మల్లురవిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి24 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి, ఇటీవలనే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవిలను వారి వారి నివాసాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించారు. సన్మానించిన వారిలోవెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుబచ్చు రామకృష్ణ,పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్‌యాదవ్, చిన్న జంగయ్యయాదవ్, షాన్‌వాజ్‌ఖాన్, శిశుపాల్‌రెడ్డి, రాములు, వర్కాల భాస్కర్‌రెడ్డి, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

● విద్యార్థి దశనుంచే కష్టపడాలి

● రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు

● ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి24 ప్రభాతవార్త:** భవిష్యత్తులో సమాజంలో ఉన్నతస్థానం సంపాదించాలంటే విద్యార్థి దశనుండే కష్టపడి చదవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని, దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఇంగ్లీషులో కనీసం 2000 పదాలకు నోటికి అర్థాలు తెలిసి ఉండాలని, ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ ఒకప్పుడు బాగా చదువుకోవడం ద్వారానే ఆ స్థాయికి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ లీగల్ హెడ్ పుట్టపాగ రఘుపతి, ఇంఛార్జి జిల్లా సంక్షమ శాఖ అధికారి జ్యోతి, మహిళాపోలీస్ స్టేషన్ సిఐ,జ్యూవెనల్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.



విద్యార్థికి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ఎస్. మోహన్‌రావు

## రోజు రోజుకు పడిపోతున్న భూగర్భ జలాలు

● మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా ● పట్టించుకోని అధికారులు

**రాజాపూర్,జనవరి 24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలను కలుపుతూ ప్రవహిస్తున్న దుందుభి వాగులో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా తూతూ మంత్రంగా దాడులు చేస్తూ పట్టించుకోని అధికారులని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కత్నేపల్లి, పంచాయతీ పరిధిలో గల దుందుభి వాగులో అక్రమ కృత్రిమ ఇసుక కొనసాగుతున్న విషయం రెవెన్యూ సిబ్బంది గుర్తించారు. అయినా ప్రతిరోజు జోరుగా అక్రమ కృత్రిమ ఇసుక కొనసాగుతుంది. ప్రతిరోజు కృత్రిమ ఇసుక తయారు చేస్తూ రాత్రి వేళలో రాజధాని హైదరాబాద్‌కు ఇసుక మాఫియా భారీ వాహనాలలో నంబర్ ప్లేట్ కనిపించకుండా వాటిని తొలగించి అక్రమ కృత్రిమ ఇసుకను తరలిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. అయినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల రైతులు భూగర్భ జలాలు రోజు రోజుకు అట్టడుగు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసిన నామమాత్రంగా దాడులు జరిపి అక్రమ కృత్రిమ ఇసుకను అరికట్టడంలో విఫలమవుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుకను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది ఇలానే కొనసాగితే భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోయి పంట పొలాలకు, పశువులకు, మనుషులు తాగడానికి చుక్కనీరు కూడా దొరకని పరిస్థితి వస్తుందని సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని అక్రమ కృత్రిమ ఇసుకను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక

## రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం విలువైన ప్రాణాలను కాపాడుకుందాం

**అలంపూరు జనవరి 24 ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సీఐ రాజు అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణ కేంద్రంలో ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా సీఐ మాట్లాడుతూ మనం చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ల విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. అన్న విషయాన్ని వాహనదారులు గమనించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా నియమాలను పాటించకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ దరించకపోవడం, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం, మైనర్ డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్ చేసే వారికి జరిమానాలు విధించడంతో పాటు జరిమానాలు చెల్లించేవిధంగా పోలీసు అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని సిఐ అన్నారు. హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వారికి పూలతో అభినందనలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ల అధికారులు తమ పరిధిలోని రోడ్ల పై వెళ్లే వాహనదారులు వారి భద్రతా కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు పుష్పలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, అందులో హెల్మెట్, షీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలని, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీసు అధికారులు వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారుడు గులాబీ పువ్వు అందజేస్తున్న సీఐ రాజు

## పీయూ పరిపాలన భవనం ముట్టడిని విజయవంతం చేయండి

### పియు జెఎసి ఛైర్మన్ బతిని రాము

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 24 ప్రభాతవార్త:** పియులో నెలకొన్న భవనం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలమూరు విశ్వవిద్యాలయ జెఎసి నాయకుడు రాము పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పియు జెఎసి ఛైర్మన్ బతిని రాము మాట్లాడుతూ బాలికల హాస్టల్‌లో భవనం, అధిక ఫీజులు, హాస్టల్ సమస్యలు, తరగతి గదులు తదితర సమస్యలు తిష్ట వేశాయని వీటి పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ఫలితం లేదని అందుకే పరిపాలన భవనం ముట్టడికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపు ఇస్తున్నామని కావున విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యు అధ్యక్షుడు సురెందర్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు మహేష్, అధ్యక్షుడు భరత్‌బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, పిడిఎస్‌యు అధ్యక్షుడు జగదీష్, విద్యార్థి నాయకులు నవీన్, భద్రు, హరికృష్ణ, గోపాల్, రాఘవేందర్, శ్రీను పాల్గొన్నారు.



## నెగ్గిన అవిశ్వాసం..

- కోస్గి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సంగీత ?
- కాంగ్రెస్ ఖాతాల్లోకి మున్సిపల్ పీఠం..



అవిశ్వాసానికి మద్దతు పలికిన కౌన్సిలర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** కోస్గి మున్సిపల్ పీఠం ఎట్టకేలకు కాంగ్రెస్ ఖాతాలోకి చేరుకున్నది..నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ చైర్ పర్సన్ శిరీషపై అవిశ్వాసం నెగ్గింది. వివరాల్లోకి వెళ్తే.. కోస్గి మున్సిపాలిటీలో మొత్తం 16 కౌన్సిలర్లు ఉన్నారు. అయితే ఇప్పటికే ఒకరు మరణించగా మరోకరు కౌన్సిలర్‌గా డిస్ క్వాలిఫై అయ్యారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మున్సిపల్ పీఠాల్లో నెలకొన్న అసమ్మతి తారా స్థాయికి చేరుతున్నది. ఇందులో భాగంగా కోస్గి మున్సిపాలిటీలోని 8మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో అవిశ్వాసానికి అనుమతి కోరిన కౌన్సిలర్లు కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీవో రామచంద్ర ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత నడుమ అవిశ్వాసం ప్రవేశ పెట్టగా మొత్తం 14 మందికి గానూ 11 మంది హాజరై అవిశ్వాసానికి మద్దతు పలికారు. దీంతో నాలుగేండ్లుగా అధికారంలో ఉన్న చైర్‌పర్సన్ శిరీష తన చైర్‌పర్సన్ నుంచి వైదొలగనున్నారు. ఆమె స్థానంలో సంగీత మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక కాన్నుట్లు సమాచారం.

## గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ పాలక మండలి నోటిఫికేషన్ విడుదల

**వెల్దండ, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ పాలక మండలి నోటిఫికేషన్‌ను మహబూబ్‌నగర్ దేవాలయ అసిస్టెంట్ కమిషన్ కార్యాలయం నుంచి నోటిఫికేషన్ విడుదలైంది. దేవాదాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చైర్మన్‌తో పాటు8 మంది పాలకమండలి సభ్యులకునోటిఫికేషన్ బుధవారం నుంచి 15 రోజుల వరకు గడువు ఉందని, ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తు చేసుకో వాలని, అభ్యర్థి యొక్క ఆధార్ కార్డు, పోలీస్ రిపోర్టు, గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి సమర్పించాలని తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ లక్ష్మి (25) మృతి చెందారు. మెడికల్ కళాశాల ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని హైదరాబాద్-2 డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టిన విషయం విధితమే. ఘటనలో తిరుమలేష్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన ఆయన భార్య లక్ష్మిని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినది. ఈ ఘటనపై నాగర్‌కర్నూల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తహీనత విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి



**వనపర్తి టౌన్ జనవరి24 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే 8,9,10 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో ఉన్న రక్తహీనతను గుర్తించి, శరీరంలో హిమగ్లోబిన్ శాతంను పెంపొందించినందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉపాధ్యయులకు సూచించారు. ఆర్‌బిఎస్‌కె ఆధ్వ ర్యంలో బుధవారం వనపర్తి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన ఎనిమియా ముక్త తెలంగాణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యా ర్థుల విద్య ప్రగతి, ఆరోగ్య ప్రగతి పై ప్రత్యేక దృష్టి సాధించి ఒదని విద్యార్థులకు అందించే ఆహారం పౌష్టికంగా అందిస్తే ప్రతి ఒక్క విద్యార్థిలో ఉన్న హిమాగ్లోబిన్ శాతం పెరిగి రక్త హీనత ఉండదని ఆయన అన్నా రు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉన్న విద్యార్థుల రక్త పరీక్షలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బిఎస్‌కె వైద్యులు రఘు, స్వప్న, ఎఎన్‌యం లక్ష్మి, శ్రీవిద్య, పాఠశాల ప్రత్యేక అధికారి లోహిత రెడ్డి, జిసిడిఓ సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD**
**M.V.O.P.NO. 684 OF 2023**

**Between:**
Smt. R.Lalitha and another **.... Petitioners**
**AND**
U.David and others **... Respondents**

To
Respondent No.2 :
To,
M.Rajkumar, S/o. Srinivasulu, Major, Occ: Owner of Lorry bearing No. TS 06 UD 0416, R/o. Upparapally, Makthal Mandal, Mahboob Nagar District.

**NOTICE**

Please take notice that the Petitioner filed above case against Respondent No.2 and claimed compensation of Rs.60,00,000/- (Rupees Sixty Lakhs Only). The above case stands posted on 19.02.2024 for your appearance. So, you are hereby directed to appear in the above case 19.02.2024 at 10.30 AM either in person or through an Advocate, failing which you will be set Ex-Partee.

**(BY ORDER OF THE COURT)**

Sd/- **M.Goverdhan Rao,**
**M.Radhika Rani**
Advocates
Flat No.106, B'Block, Prajay Alkapuri APTS, Green Hills Cly, RD.No.1, R.K.Puram, Hyderabad-500035.
Counsel For Petitioners
**Cell: 9948394469, 7675977386.**